వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం

2

నవభూమి
జిల్లా అనుబంధం
30 డిసెంబర్,2024 సోమవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in

దేశం దాటిన ఆర్డిటి సంస్థ సేవలు

- రెండురాష్ట్రాల్లో 8 జిల్లాల్లో ఆర్డిటిసంస్థ విస్తరించిన వైనం
- పి జి విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజ్ శిక్షణ
- విద్య వైద్యం తోపాటు స్పోర్ట్స్‌కు పెద్దపీట
- పేదరిక విద్యార్థులను రిచ్‌గా చూడాలన్నదే ఆర్డిటిలక్ష్యం
- వికలాంగులకు కూడా ప్రత్యేక శిక్షణ
- మంగ్లీని సింగర్‌గా మార్చినది ఆర్డిటి సంస్థ

అనంతపురం బ్యూరో డిసెంబర్ 29 నవభూమి ఆర్డిటి సంస్థ ఒక అనంతపురం జిల్లాలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సేవలు చేయడంలో ముందు వరుసలో ఉంది. భారతదేశంలోనే కాదు పక్కనున్న ఇతర దేశాలైన శ్రీలంక నేపాల్ దేశాల్లో కూడా ఆర్డిటి సేవలు విస్తరించాయి పేదరికం లేని సమాజాన్ని చూడడమే ఆర్డిటి సంస్థ కర్తవ్యం. 1969లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థను ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా అంటే కరువు జిల్లా. దేశంలోనే జై సల్మేర్ తర్వాత అత్యల్పంగా వర్షపాతం నమోదయ్యే జిల్లా అనంతపురం జిల్లా. 1969లో ఆర్డిటి సమస్త ఏర్పాటు కాకముందు అనంతపురం జిల్లా ప్రజలు కరువుతో అలమటిస్తున్న రోజుల్లో ఆర్డిటి సంస్థ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాను దత్తత తీసుకుని మొదట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు. అనంతపురం జిల్లాలో నీటి సమస్య లేకుండా చేయాలనే సంకల్పంతో జిల్లాలో 8 వేల బావులు తవ్వించి తద్వారా ప్రతి ఎకరాకు నీరు అందించడానికి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎంతో కృషి చేశారని చెప్పవచ్చు. అలాగే విద్య వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లాలోని 63 మండలాల్లో ఆర్డిటి పాఠశాలలు నిర్మించడంతోపాటు, జిల్లాలో హెల్త్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. అలాగే బత్తలపల్లి మండల కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించి పేదలకు మంచి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో కోట్ల రూపాయలు వెచ్చించి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించారు. ఆ తర్వాత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తనయుడు ఆర్డిటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ ఒక అడుగు ముందుకేసి విద్య వైద్యం తో పాటు స్పోర్ట్స్ లో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి దేశంలోనే క్రికెట్, బ్యాడ్మింటన్, హాకీ, వాలీబాల్, ఇలాంటి పలు క్రీడలకు శిక్షణ ఇచ్చి క్రీడారంగంలో కూడా ఆర్ డి టి సంస్థ ముందుకు వెళ్తోంది. ఇటీవల నార్పల మండలానికి చెందిన అనూష రెడ్డి క్రికెట్లో గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే మ్యూజికల్ రంగానికి ఆర్డిటి సంస్థ ప్రాధాన్యత ఇచ్చింది. అనంతపురం జిల్లా గుత్తి మండలానికి చెందిన మంగ్లీకి మ్యూజిక్ రంగంలో ట్రైనింగ్ ఇచ్చి మంచి సింగర్ గా గుర్తింపు రావడానికి ఆర్డిటి సంస్థ ఎంతో కృషి చేసినట్లు తెలుస్తోంది. బుక్కరాయసంద్రం మండలంలో ఆర్డిటి సంస్థ పీజీ పూర్తయిన విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజ్ నేర్పించి వారిని ఇతర దేశాల్లో జాబ్ చేయడానికి ఆర్డిటి సంస్థ ఎంతో తోడ్పాటు అందిస్తోంది. ఎంతోమంది పీజీ స్టూడెంట్స్ ఇతర దేశాల్లో వాళ్ల టాలెంట్ బట్టి ఒక లక్ష రూపాయలు నుండి 2 లక్షల వరకు వేతనాన్ని తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. 9 నెలల్లో పీజీ స్టూడెంట్స్ కు ఫారెన్ లాంగ్వేజ్ నేర్చుకోవడానికి ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. అలాగే వికలాంగులకు క్రికెట్, బ్యాట్మింటన్ తదితర క్రీడల్లో కూడా శిక్షణ ఇచ్చి వారి ప్రతిభను వెలికితీ స్తోంది. వికలాంగులు కూడా క్రీడారంగంలో తమ ప్రతిభను చాటి ఎన్నో బహుమతులు అందుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్లో అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లా, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, శ్రీశైలం, వరంగల్ జిల్లాలో కూడా ఆర్డిటి సేవలు విస్తరించాయి. ముఖ్యంగా శ్రీశైలం ప్రాంతంలో శెంచుల జీవితం విధానం దుర్భరంగా ఉండడంవల్ల అక్కడ జీవిస్తున్న గిరిజనులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని వారికి అక్షరాస్యత లేకపోవడం అడవుల్లో సంచరించి కూలికి వెళ్లి వచ్చిన డబ్బుతో పూట గడుపుకోవడం వారికి డ్రింక్ అలవాటు ఉండడంవల్ల వచ్చిన సొమ్మును వృధా చేసుకుంటున్నారు. నేడు జరిగితే చాలు రేపటి గురించి వారు ఆలోచించరు. అలాగే పిల్లలకు అడవుల్లో నివసిస్తున్నందున పిల్లలకు వైన్ టు డ్రాప్స్ ఇవ్వడం వల్ల వారు బాగా నిద్రపోతారని జంతువుల నుంచి ముప్పు ఉండదని పిల్లలకు కూడా ఆ అలవాటును నేర్పిస్తున్నట్లు తెలుస్తుంది. అలాంటి వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని సంకల్పంతో వారికి ఇల్లు కట్టించడంతోపాటు, వైద్య సేవలు, అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఇలా రెండు రాష్ట్రాల్లో 8 జిల్లాల్లో ఆర్డిటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. పేదరికం చదువుకు అడ్డు రాకూడదు అన్న లక్ష్యంతో పేదరికంతో మగ్గుతున్న విద్యార్థులకు మంచి విద్యనందించి వారి కుటుంబాలను ధనవంతుల కుటుంబాలుగా మార్చడానికి ఆర్డిటి సమస్త చేస్తున్న కృషి మరువలేనిది. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలను ఆయన సతీమణి అన్నె ఫెర్రర్, ఆర్డిటి డైరెక్టర్స్ మంచో ఫెర్రర్, విశాల ఫెర్రర్లు ఎంతో కృషి చేస్తున్నారు. మంచో ఫెర్రర్ క్రీడా స్థాయిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ఎంతో కష్టపడుతున్నారు. ఇప్పుడు దేశంలోనే కాదు శ్రీలంక, నేపాల్ దేశంలో కూడా ఆర్డిటి సమస్త సేవలు విస్తరిస్తున్నాయి. ప్రభుత్వాలతో దీటుగా ఆర్డిటి సంస్థ పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్సీ గొల్ల బాబురావుకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకుడు చట్టుమాల బాలకృష్ణ

దెందులూరు డిసెంబర్ 29 నవభూమి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఎమ్మెల్సీ గొల్ల బాబురావు ను పలువూరు దెందులూరు మండల వైఎస్ఆర్ నాయకులు. కార్యకం లు.ఏలూరు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్సీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎంపికైన గొల్ల బాబురావును దెందులూరు మండలం కొత్తగూడెం పంచాయతీ కొమురేపల్లి గ్రామానికి చెందిన వైసిపి యువనేత చట్టు మాల బాలకృష్ణ ఎమ్మెల్సీ గొల్ల బాబురావుకు బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించిన జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు కొఠారు లక్ష్మీ దంపతులు

దెందులూరు డిసెంబర్ 29 నవభూమి ప్రజలందరి జీవితాల్లో నూతన సంవత్సరం పాడిపంటలు సుఖ సంతోషాలు ఆనందంతో కుటుంబ సభ్యులందరితో నూతన జనసేన. టిడిపి కూటమి ప్రభుత్వంలో అందరికీ మంచి జరుగుతుందని జరగాలని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు. మహిళా నియోజకవర్గ నాయకురాలు కొఠారు లక్ష్మి అన్నారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ను దెందులూరు నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. వీర మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాబోయే రోజుల్లో జనసేన అధినేతను ముఖ్యమంత్రిగా చూడాలని వారు ఆకాంక్షించారు

కొఠారు ఆదిశేషు
కొఠారు లక్ష్మీ
2025
2025

గురుకుల పాఠశాలల్లో అదనపు
సీట్లు కేటాయించండి

- ◆ నసనకోట ఎంజేపి పాఠశాలను జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేయండి
- ◆ ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీకి ఎమ్మెల్యే పరిటల సునీత విజ్ఞప్తి
- ◆ వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతను కలసిన ఎంజేపీ సెక్రటరీ కృష్ణమోహన్

అనంతపురం డిసెంబర్ 29 నవభూమి రాప్తాడు నియోజకవర్గంలో గురుకుల పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి ప్రతి తరగతికి అదనపు సీట్లు కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ జిల్లా పర్యటనలో భాగంగా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పేరూరు, నసనకోట ఎంజేపి బాల బాలికల పాఠశాలల పరిశీలనకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలల్లో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. రామగిరి ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని.. ఈ ప్రాంతంలో రైతులు, కూలీలు ఎక్కువగా ఉన్నారన్నారు. వీరి పిల్లల్ని దూర ప్రాంతాలకు వెళ్లి చదివించే పరిస్థితి ఉండదన్నారు. అందుకే ఎక్కువగా పేరూరు, నసనకోట ఎంజేపి గురుకుల పాఠశాలల మీద ఆధారపడ్డారన్నారు. ఈ నేపథ్యంలో తగినన్ని సీట్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి అదనపు సీట్లు, తరగతులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నసనకోట ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాల 10వ తరగతి వరకే ఉందన్నారు. 10 తర్వాత చాలా మంది బాలికల్ని దూర ప్రాంతాలకు పంపించలేక చదువు ఆపేస్తున్నారన్నారు. అందుకే ఇక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయంపై సంబంధిత మంత్రికి వినతిపత్రం ఇవ్వగా ఆ ఫైల్ అదనపు సమాచారం కోసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉన్నట్టు తెలుపుతూ వారికి కావలసిన సమాచారాన్ని అందజేసి వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కళాశాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మరోవైపు పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని వాటికోసం పూర్తి స్థాయిలో నిధులు వచ్చేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలకు ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ సానుకూలంగా స్పందించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వీటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం

- ◆ సాగులో యాంత్రీకరణ ఇందులో భాగమే
- ◆ అందుకే ప్రభుత్వం ఆదిశగా రైతులను ప్రోత్సహిస్తోంది
- ◆ పంట కోత యంత్రాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ◆ సబ్సిడీపై పంట కోత యంత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం డిసెంబర్ 29 నవభూమి వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం అని.. సాగులో యాంత్రీకరణ కూడా ఇందులో భాగమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రైతులకు సబ్సిడీపై పంట కోత యంత్రాలను ఆమె పంపిణీ చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కనగానపల్లి మండలం తూముచర్ల గ్రామానికి చెందిన కురుబ మల్లే వసికేరప్ప, చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన అశ్వర్థ రెడ్డి, ప్యాదిండి గ్రామానికి చెందిన చంద్రాచర్ల నరసింహులుకి సబ్సిడీపై యంత్రాలను ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఒక్కో యంత్రం విలువ 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2లక్షల రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుంది. యంత్రాలు అందుకున్న రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఇలాంటి యంత్రాలు వస్తాయని ఆశించామని.. కానీ ఎక్కడా ఆ ఊసే లేదన్నారు. ఈ రోజు ఎమ్మెల్యే సునీత సహకారంతో యంత్రాలు అందాయని రైతులన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులకు పెట్టుబడుల భారం పెరిగిపోయి వ్యవసాయం భారమైందన్నారు. ఇందులో ముఖ్యంగా కూలీల ఖర్చు ఎక్కువగా ఉందని.. పైగా కూలీల కొరత కూడా ఉందన్నారు. దీనిని అధిగమించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడుతాయన్నారు. వ్యవసాయాన్ని సులభతరం చేసే విధంగా సాంకేతికత తీసుకురావాలని మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారని.. అందులో భాగంగానే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరికొంత మంది రైతులకు ఇలాంటి యంత్రాలు ఇతర అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుజాత ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత

లూబీ మోటార్స్ డీలర్ బాదంపూడి రమేష్ బాబు

లూబి
పంపులు
www.lubipumps.com
50+
Lubi
PUMPS
SRI SUJATHA ENGINEERING WORKS
శ్రీ సుజాత ఇంజనీరింగ్ వర్క్స్

Lubi
PUMPS
లూబి
పంపులు
మోటార్లు
FOOT MOUNT MOTOR
FLANGE MOUNT SPLINE SHAFT MOTOR

దెందులూరు డిసెంబర్ 29 నవభూమి రైతులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయం చేసేందుకు లూబీ మోటార్స్ కంపెనీ ద్వారా నాణ్యమైన అతి తక్కువ ధరకే రైతులకు మాటలను అందిస్తూ రైతులందరి మనల్ని పొందుతున్నామని. దెందులూరు మండలం మేదిన రావుపాలెం గ్రామానికి చెందిన సుజాత ఇంజనీరింగ్ వర్క్ అధినేత. లూబి మోటార్స్ డీలర్ బాదంపూడి రమేష్ బాబు అన్నారు. ఏలూరు పాత బస్టాండ్ సమీపంలోని సుజాత ఇంజనీరింగ్ వర్క్స్. లూబి డీలర్ కార్యాలయం లో బాదంపూడి రమేష్ బాబు నూతన సంవత్సరం సందర్భంగా మోటార్ల మెకానికులకు క్యాలెండర్లను డైరీలను బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు మెకానికులకు అందించారు. ఈ సందర్భంగా బాదంపూడి రమేష్ బాబు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ బోర్లను మోటార్లను అందిస్తున్నామని రమేష్ బాబు తెలిపారు.

అశోక్‌నగర్‌లో దంత వైద్య శిబిరం

దెందులూరు డిసెంబర్ 29 నవభూమి ఏలూరు లోని అశోకనగర్ నెస్ట్ అపార్టుమెంట్లలో కీ.శ. కొమ్మిని శౌరి పాల్ వర్ధంతి సందర్భంగా కొమ్మిని కుటుంబ సభ్యులు డేవిడ్ మార్తమ్మచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ కుమార్ ఎం. డి. ఎస్. దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వ్యాధి వచ్చిన తరువాత కాకుండా ఆరోగ్యంగా ఉన్నప్పుడే వైద్యుని సంప్రదించడం చాలా మంచిదని, ఇలాంటి శిబిరాల ద్వార దంత సంరక్షణ మీద అవగాహన కలుగుతుందని చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ వ్యవస్థాపక కరస్పాండెంట్ డాక్టర్ ఫాదర్ బాల మాట్లాడుతూ శౌరి పాల్ గారు ఒక మంచి వకీలుగా ఏలూరు లో విశేష సేవలందించారని, దంత సంరక్షణ మనిషి ఆరోగ్యంలో చాలా ప్రధానమని చెప్పారు. ఈ శిబిరాన్ని డాక్టర్ సురేంద్ర వర్మ మరియు డాక్టర్ కొమ్మిని మేఘన నిర్వహించారు. శ్రీ కొమ్మిని జాన్ ఆంథ్రూస్, శ్రీ కొమ్మిని జోస్, శ్రీ కొమ్మిని టోనీ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రత్న మేరీ ప్రభృతులు పాల్గొన్నారు. డేవిడ్ మార్తమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి. చార్లెస్ వందన సమర్పణ చేశారు.

కీ.శే. కొమ్మిని శౌరి పాల్ గారి
జ్ఞాపకార్థం
ఉచిత దంత వైద్య శిబిరం
FREE DENTAL CAMP
29 DECEMBER 2024
Dr.B.Surendra
Dr.K.Meghana

రోడ్డు పనుల నాణ్యతలో

రాజీ లేకుండా పని చేయాలి

- కాంట్రాక్టర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన
- రాంనగర్ 80ఫీట్ మార్గంలో జరుగుతున్న రోడ్డు పనులు పరిశీలన
- టీడీపీ అధికారంలోకి వచ్చాకనే రోడ్లకు మోక్షం వస్తోందన్న ఎమ్మెల్యే

అనంతపురం డిసెంబర్ 29 నవభూమి రోడ్డు పనుల నాణ్యతలో రాజీ లేకుండా పని చేయాలని కాంట్రాక్టర్లకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం నగరంలోని రాంనగర్ 80ఫీట్ మార్గంలో శ్రీనగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఆయన రోడ్డు వెంబడి మొత్తం పనులు పరిశీలించారు. నాణ్యత విషయం గురించి తెలుసుకున్నారు. అనంతరం కాంట్రాక్టర్లతో మాట్లాడి.. పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వైసీపీ హయాంలో నగరంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉండేవని.. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. నగరంలో రోడ్లన్నీ మరమ్మతులు చేస్తామని.. నూతన రోడ్లు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, తెలుగుయువత నాయకుడు నెట్టమ్ బాలకృష్ణ, టీడీపి డాక్టర్ సెల్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీ ప్రసాద్, పంచాయితీరాజ్ ఛాంబర్ నాయకుడు, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, టిడిపి నాయకులు గొనుగుంట్ల అమర్, చేరుకుతోట పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీపై వస్తున్న

అసత్య ఆరోపణలపై ప్రెస్‌మీట్

- హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అండ్ కాలేజీలో
- ఎలాంటి అవకతవకలు జరగలేదు విద్యార్థుల డబ్బులు ఎవరు వాడుకోలేదు
- హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీకున్న మంచి పేరును చెడ కొట్టాలని కొంతమంది ప్రయత్నం
- కాలేజీని అప్రతిష్టపాలు చేయాలనుకునే వారిపై కేసులు నమోదు చేస్తాం
- ఇప్పటికే రెండు నెలల క్రితం దెందులూరు పోలీసులకు ఫిర్యాదు

దెందులూరు డిసెంబరు 29 నవభూమి రాష్ట్రంలోనే అత్యంత క్రమశిక్షణ కలిగి విద్యలో నూతన టెక్నాలజీతో రోజురోజుకి విద్యా వ్యాప్తి లో దూసుకుపోతున్న దెందులూరు మండలం గోపన్న పాలెం పంచాయతీ పరిధిలోని వేగవరం లో ఉన్న హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో అవకతవకలు జరిగాయని విద్యార్థుల నగదు కాలేజీలో కొంతమంది వాడేసుకున్నారని జరుగుతున్న అసత్య ప్రచారాలను ఎవరో నమ్మవద్దని హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీ వ్యవస్థాపక చైర్మన్ ఇ.వి రమేష్. కాలేజీ కార్యదర్శి అట్లూరి శ్రీనివాస్. ట్రెజరర్ ఎం వెంకయ్య . కళాశాల హెచ్ఎం లావణ్య అన్నారు. ఆదివారం దెందులూరు మండలం వేగవరం లోని శ్రీ హేలాపురి కాలేజీ ఆవరణలో ప్రిన్సిపాల్ ఎం లావణ్య. ఏవో కరుణానిధితో కలిసి చైర్మన్ కార్యదర్శులు రమేష్, అట్లూరి శ్రీనివాస్.వెంకయ్యలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ మేనేజ్మెంట్ మాట్లాడుతూ కొన్ని సోషల్ మీడియాలో గ్రూపుల్లో కొంతమంది పనిగట్టుకుని మంచి పేరు ఉన్న హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ ఉన్నతిని అభివృద్ధిని అడ్డుకోవాలని ఉద్దేశంతో అసత్య చెడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ఎవ్వరూ నమ్మవద్దని అన్నారు.ప్రచారం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని రెండు నెల క్రితమే దెందులూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని చైర్మన్ రమేష్ అన్నారు. ఎవరైనా సరే తప్పు జరిగితే కాలేజీలో విద్యార్థులు గాని ఉపాధ్యాయులు గాని లేదా విద్యార్థులు తల్లిదండ్రులు గాని ఫిర్యాదు చేయాలి గాని అసలు తప్పే జరగనప్పుడు ఎవరో బయట వ్యక్తులు మా హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ కున్న మంచి పేరును చెడగొట్టాలని ఉద్దేశంతోనే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని దయచేసి మీడియా వారు నిర్ధారించుకుని వివరణ తీసుకుని మాత్రమే సంబంధిత పత్రికల్లో గాని సోషల్ మీడియాలో గాని వేయాలని హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం మీడియా ముఖంగా కోరారు.

ప్రత్యేక ఆఫర్లతో రాము ఆటోమొబైల్స్,ఆయిల్స్ షాపు

ఆశ్రమం ఎదురుగా రాము ఆటోమొబైల్స్ ఆయిల్స్ షాప్ ఏర్పాటు


ప్రొ॥ బి.రాము
రాము ఆటోమొబై
మావద్ద EX 200,EX110,EX 70 మిషన్ల
అన్ని సామాన్లు లభించును. మరియు ట్రాక్టర్లక
అన్నికంపెనీల టూవీలర్స్ ఇంజన్ ఆయిల్స్,హైడ్రాలిక్
యాడ్ బ్లూ ఆయిల్ మరియు స్పేర్‌పార్ట్స్ లభ
ఆటోనగర్, ఆశ్రం హాస్పిటల్ ఎదురుగా, A బ్లాక్, యూనియన్ కాంప్లెక్స్,

దెందులూరు డిసెంబర్ 29 నవభూమి ప్రతినిత్యం జెసిబి లు లారీలు వ్యానులు ట్రాక్టర్లు ఆటోలు వాహనాలకు సంబంధించిన అన్ని రకాల ఇంజన్ ఆయిల్ లు. చిన్నచిన్న పనిముట్లు ఆటోమొబైల్స్ సంబంధించి అన్నికొత్తత్త పనిముట్లు అందరికీ అందుబాటులో అతి తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులను అందించేందుకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని మల్కాపురం పంచాయతీ పరిధిలోని ఆటోనగర్ ఫ్లైఓవర్ పక్కన రాము ఆటోమొబైల్స్ మరియు ఆయిల్స్ సరపర షాప్ అధినేత. దోసపాడు తెలుగుదేశం పార్టీ యువ నేత. బొల్లె రాము అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా దెందులూరు మండలం అన్ని గ్రామ పంచాయతీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు జెసిబి లారీ, ఆటో, ట్రాక్టర్, వ్యాన్, ద్విచక్ర వాహనాల వాహనదారులు ఖాతాదారులకు బొల్లే రాము నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అగ్నికుల క్షత్రియ కుల సంఘం ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలి

నెల్లూరు,డిసెంబర్ 29,(నవభూమి)::నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో అగ్నికుల క్షత్రియ కులస్తుల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని... ఈ సమావేశాల్లో నెల్లూరు జిల్లాలో ఉన్న అగ్నికుల క్షత్రియ కులస్తులందరూ పాల్గొని.. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని అగ్నికుల క్షత్రియ కులస్తుల సంఘం మాజీ సభ్యులు ధనుంజయ పిలుపునిచ్చారు.నెల్లూరు నగరంలోని నవాబ్ పేట ప్రాంతంలో ఉన్న శ్రీకృష్ణ ధర్మరాజ స్వామి దేవస్థానం దగ్గర మీడియా సమావేశంలో ధనుంజయ మాట్లాడుతూ నెల్లూరు, గూడూరులలో ఉన్న శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి దేవాలయాలకు సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ.. దేవస్థానం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడటంలో అగ్నికుల క్షత్రియ కులస్తుల సంఘం నాయకుడుగా చెప్పుకునే ఆ నాయకుడు ఏనాడు కూడా దృష్టి పెట్టలేదని విమర్శించారు.అంతేకాకుండా కనీసం అగ్నికుల క్షత్రియ కుల సంఘం ఏర్పాటు అయినప్పటి నుంచి కనీసం సమావేశాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు.అగ్నికుల క్షత్రియ కులస్తులందరినీ ఏకం చేయడానికి నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో ఆత్మీయ సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తున్నామని.. ఈ సమావేశంలో అగ్నికుల క్షత్రియ కులస్తులందరూ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

క్రిస్మస్ పండుగ సందర్భంగా అన్నదానం

నెల్లూరు,డిసెంబర్ 29,(నవభూమి):: క్రిస్మస్ పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని బట్వాడిపాలెం సెంటర్ ప్రాంతంలో ఉన్న ది సెంటినరీ తెలుగు బాపతి చర్చ్,చిస్టియన్ యూత్ ఫిలోషిప్ ఆధ్వర్యంలో బట్వాడిపాలెం సెంటర్ దగ్గర అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నామని.. ఆరోజు వర్షం పడటంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయామన్నారు.డిసెంబర్ 29వ తేదీన వర్షం లేకపోవడంతో సుమారు 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద్, ప్రశాంత్,సన్నీ,కిరణ్,ప్రవీణ్,కిషోర్,అశోక్,సందీప్, శరత్,మురళి,భీమారావు,తదితరులు,పాల్గొన్నారు.

దెందులూరులో హైందవ శంఖారావంకు మద్దతుగా బైక్ ర్యాలీ

దెందులూరు డిసెంబర్ 29 నవభూమి హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో జనవరి ఐదో తేదీన నిర్వహిస్తున్న హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు మద్దతుగా దెందులూరు రామదండు ఆధ్వర్యంలో దెందులూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. దెందులూరులోని శివాలయం వద్ద నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గ్రామంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్, ఇంద్రవనం, 9వ వార్డు, రామాలయం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అని గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అని నినాదాలు చేస్తూ నిర్వహించిన బైక్ ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. హైందవ శంఖారావంకు మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో హైందవ శంఖారావం దెందులూరు కన్వీనర్ మేడిచర్ల కృష్ణ,రామదండు మిరపల రాజేష్ , మెరుగు వీర్రాజు, జోషుల చంద్రశేఖర్, పండురి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన మరువాడ ఈశ్వర రావు

మాడుగుల డిసెంబర్ 29 నవభూమి : మండలం లోని ఎల్. పోన్నవోలు పంచాయితీ నరసయ్య పేట గిరిజన ఆశ్రమ పాఠశాల ను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మరువాడ ఈశ్వర రావు ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో మరుగు దొడ్లు శుభ్రంగా లేవని, విద్యార్డులు తినే కందిపప్పు నాసిరకంగా ఉందని అన్నారు. అలాగే గదుల్లో చిరిగిపోయిన రగ్గులు , దుప్పట్లు చిరిగిపోయి ఉన్నాయని గుర్తించాను అని ఆయన తెలిపారు.ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు తెలియజేస్తానని ఆయన తెలిపారు.

ఐక్యమత్యమే మహాబలం

యాంకర్ ఆరే శ్యామల

బాపట్ల – నవభుమి : ఐక్యమత్యమే మహాబలం అని రెడ్డి బిజినెస్ గ్రూపు సమావేశంలో యాంకర్ అరె శ్యామల పేర్కొన్నారు.వివిధ రంగాలలో స్థిరపడిన రెడ్డి ఆత్మీయ సోదరులు ఒకరికొకరు పరస్పరం సహకరించుకోవడం ద్వారా సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా బలపడతామని ప్రముఖ యాంకర్ ఆరే శ్యామల రెడ్డి పేర్కొన్నారు.శ్యామల కోటిరెడ్డి అధ్యక్షతన రెడ్డి బిజినెస్ గ్రూపు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పలు విషయాలను చర్చించారు.వివిధ రంగాల్లో స్వయంకృషితో ఎదిగి స్థిరపడిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పలువురుని ఒకే వేదిక మీదకు తీసుకురావడం ద్వారా పరస్పర సహకార సంబంధాలు పెంపొందించే ఉద్దేశంతో బాపట్ల పట్టణం సూర్య కాళీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం రెడ్డి బిజినెస్ గ్రూపు వ్యవస్థాపకులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వరల్డ్ వైడ్ కన్సల్టెన్ ఎడ్యుకేషన్ కన్సల్ టెన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఉడుముల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశ విదేశాలలో విద్య అవకాశాల కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని ఈ సమావేశంలో ప్రకటించారు.విజయవాడ పట్టణానికి చెందిన ప్రసిద్ధ బిఎన్ఆర్ జువెలర్స్ డైరెక్టర్ వింతా శ్రీనివాసరెడ్డి స్వయం ఉపాధి అవకాశాల కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు.మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థల డైరెక్టర్ అన్నపురెడ్డి రామస్వామిరెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.రెడ్డి బిజినెస్ గ్రూపు వేదికలను రెడ్డి సోదరులు వినియోగించుకోవాలని ఆ సంస్థ వ్యవస్థాపకులు ఏనుగు శ్రీనివాసరెడ్డి తెలిపారు. నూతన సినీ నటుడు శ్రీహర్షరెడ్డి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆయన నటించిన లవ్ యు ఫాదర్ సినిమా సాంగ్ లాంచ్ చేశారు.రెడ్డి బిజినెస్ గ్రూపు సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ యాంకర్ శ్యామల శ్రీహర్షా రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కుంచాల భూపతి రెడ్డి,నంగు గోవర్ధన్ రెడ్డి,మున్నం భోగేశ్వర రెడ్డి,కంటి వైద్యులు కొల్లి శివరామి రెడ్డి,గుంటూరు రెడ్డి హాస్టల్ సంజీవరెడ్డి,ఎస్సై కోటా రహీం రెడ్డి,అడ్వకేట్స్ పిట్ల శ్రీనివాస్ రెడ్డి,భోగి రెడ్డి రమేష్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,జర్నలిస్టులు యన్.నాగార్జునరెడ్డి, సమ్మెట శ్రీనివాస్ రెడ్డి,దొంతిరెడ్డి ఏడుకొండలు,ఆక్వా వ్యాపారవేత్త అక్కల రమణారెడ్డి,గ్రామీణ వైద్యులు దుండి మస్తాన్ రెడ్డి,దిండు విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచి పిట్టు ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

REDDY
BUSINESS GROUP

మంత్రి ఇన్చార్జిఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు చెప్పిన విద్యార్థులు

యర్రగొండపాలెం డిసెంబర్ 28 నవభూమి న్యూస్ ఇటీవల కాలంలో హాస్టల్ లను తనిఖీ చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కు హాస్టల్స్ లోని సమస్యలను విద్యార్థులు, వార్డెన్ ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎరిక్షన్ బాబు.ప్రత్యేక చొరవ తీసుకుని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ని ప్రత్యేకంగా హాస్థల్స్ అభివృద్ధికి సహకరించాలని కోరడంతో నేడు హాస్థల్స్ మరమ్మతులు, సౌకర్యాల కోసం 3 హాస్థల్స్ కు 82.20 లక్షలు విడుదల చేయించడంలో ఎరిక్షన్ బాబు ప్రత్యేక శ్రద్ధ వహించారు. దీంతో హాస్థల్స్ విద్యార్థులు, వార్డెన్స్ ఎరిక్షన్ బాబు , మంత్రి కి ధన్యవాదములు తెలిపారు.

కొండ్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆశ్రీత్ రెడ్డి

నెల్లూరు,డిసెంబర్ 29,(నవభూమి):: నెల్లూరు నగరంలోని ఆదాల ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన ముంగమూరు ఆశ్రీత్ రెడ్డి కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన ముంగమూరు ఆశ్రిత్ రెడ్డిని కొండ్రెడ్డి రంగారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్,విద్యార్థి విభాగం నాయకులు లిఖిత్,సిద్ధార్థ,హర్ష,తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం డిసెంబర్29 నవభూమి రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలం, పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన చెంద్రెడ్డి నరసింహులు కి 50వేల రూపాయల సిఎం ఆర్ ఎఫ్ చెక్కును అనంతపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ్యురాలు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ అందజేశారు.ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొందిన వారికి కూడా సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

బాపట్ల – నవభుమి : మహిళా సమాఖ్య మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా రక్తదాన శిబిరం,మహిళలకు ఆరోగ్య పరీక్షల శిబిరం కొత్త బస్టాండ్ దగ్గర ఈకో హౌస్లో ఆదివారం నిర్వహించారు.స్త్రీల ప్రత్యేకమైన సమస్యలతో బాటు,అధిక బరువు,మెటాబాలిక్ జబ్బులు,షుగర్, రక్తపోటు వంటి పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు.ఏరియా వైద్యశాల వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది డాక్టర్ మీనా,డాక్టర్ శరత్ బోస్,డాక్టర్ టి.వి కోటేశ్వరరావు,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోలా పద్మజ, కార్యదర్శి బొమ్మిశెట్టి అనంత కుమారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిరస్మరణీయురాలు వెలగపూడి సరస్వతమ్మ

బాపట్ల – నవభుమి : బాపట్ల ప్రాంతంలో స్త్రీ విద్యవ్యాప్తికి విశేషంగా కృషి చేసిన వారిలో అగ్రగణ్యులు వెలగపూడి సరస్వతమ్మ అని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.సరస్వతమ్మ జయంతి సందర్భంగా ఆదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎస్ఎంజి జూనియర్ కళాశాల వద్దనున్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1915లో ఆమెచే ప్రారంభించబడిన యువతి విద్యా నిలయం నేడు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలగ అభివృద్ధి చెందిందన్నారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి సరస్వతమ్మ తన జీవిత సర్వస్వాన్ని అర్పించారన్నారు.పట్టణం నడిబొడ్డున అర ఎకరం స్థలాన్ని ఆ విద్యా సంస్థకు విరాళంగా ఇచ్చారన్నారు.స్త్రీ జనాభివృద్ధికి ఆమె చేసిన కృషి అనన్య సామాన్యమైనదన్నారు.ఆమె త్యాగనిరతి నిరుపమానమైనదన్నారు.ఆ విద్యాసంస్థల్లో చదివిన మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మహిళాభివృద్ధికై పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్జి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.శివ పార్వతి,జి.గాయత్రి,విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లు పాడుబెట్టారు!

ఒంగోలు, నవభూమి : పట్టణ పేదల సొంతింటి కల నెరవేరడానికి నిధుల సమస్య ఎదురైంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదల ఇళ్లను పాడుబెట్టారు. పైసా ఖర్చుచేయ కుండా, లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారు. పట్టణ పేదల కోసం పక్కా ఇళ్లు నిర్మించి, పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. జిల్లాలోని ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరిలో జీప్లస్త్రీ నిర్మాణాలను చేపట్టి అర్హులైన వారికి ఇంటి పత్రాలు మంజూరు చేసింది. 60శాతం పనులు పూర్తిచేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో అంతా తారుమారైంది.

నెల్లూరు క్లబ్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

నెల్లూరు,డిసెంబర్ 29,(నవభూమి)::నెల్లూరు నగరంలోని మెట్లిన్స్ క్లబ్ లో షటిల్ బ్యాట్మింటన్ పోటీలు నువ్వా నేనా అన్నట్లు సాగాయి.మెక్లిన్స్ క్లబ్ కు సంబంధించి మొత్తం 30 టీములు బరిలోకి దిగాయి.నెల్లూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, పలువురు ప్రముఖులు టీంలుగా ఏర్పడి ఈ పోటీల్లో పాల్గొన్నారు.కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,నెల్లూరు క్లబ్ అధ్యక్షులు కొండేటి శివారెడ్డి, నెల్లూరు క్లబ్ ఉపాధ్యక్షులు వీరేపల్లి అశోక్ డాక్టర్ రామలింగారెడ్డి,సూరం రాజశేఖర్ రెడ్డి శిల్ప స్కూలు మల్లికార్జున్ రెడ్డి,అక్కిమ్ చంద్రారెడ్డి, 19వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి తదితరులు సెటిల్ బ్యాడ్మింటన్ లో బరిలోకి దిగారు.బి విభాగానికి సంబంధించి షటిల్ బ్యాడ్మింటన్ విజేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,సూరం రాజశేఖర్ రెడ్డి నిలిచారు. గెలుపొందిన వారికి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు క్లబ్ కార్యదర్శి సుధాకర్ రెడ్డి,ఇతర కార్యవర్గ సభ్యులు,క్లబ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు

మోద కొండమ్మకు అర కేజీ వెండి అందజేసిన భక్తులు

మాడుగుల డిసెంబర్ 29 నవభూమి : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు అర కేజీ వెండి ని అమ్మవారికి అందజేశారు.గ్రామానికి చెందిన కొట్టాపు కొండలరావు దంపతులు , కొట్టాపు రమణ బాబు దంపతులు, కొట్టాపు వరాహ మూర్తి దంపతులు , కొట్టాపు మాణిక్యం దంపతులు , బైలపూడి వెంకటరావు దంపతులు కలిసి అమ్మవారికి అర కేజీ వెండి నీ ఆలయ కమిటీ చైర్మన్ , గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరావు అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు పాల్గొన్నారు.

మాడుగులలో పల్లె వనం కార్యక్రమం

మొక్కలు నాటిన ప్రభుత్వ అధికారులు

మాడుగుల డిసెంబర్ 29 నవభూమి : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పల్లె వనం కార్యక్రమం నిర్వహించారు.ఈ క్రమంలోనే కొబ్బరి , మామిడి , జామ , నేరేడు , నిమ్మ , ఉసిరి ఇలా 102 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఏపీఓ మురళీ కృష్ణ మాట్లాడుతూ 102 మొక్కలను నాటామని ఆయన అన్నారు.అలాగే ఈ మొక్కల మధ్యలో జాగింగ్ ట్రాక్ నిర్మాణం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఎంపీపీ వెంకట రాజారాం , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం

కోరుకొండ, నవభూమి: రాష్ట్ర సివిల్ సప్లయి శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు శనివారం తూర్పుగోదావరి జిల్లా మధురపూడి విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రమాదాల్లో బాధితులైన జనసేన క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు అందజేసేందుకు వచ్చిన మంత్రి నాదెండ్లకు మధురపూడి విమానాశ్రయం వద్ద పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వాగతం పలికారు. నాదెండ్లకు ఎమ్మెల్యే బత్తుల గజమాల వేసి సత్కరించారు. ధాన్యం బస్తాలతో నిండిన రెండెడ్ల బండి నమూనాను అందజేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే బత్తుల రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జనసేన నా యకురాలు బత్తుల వెంకటలక్ష్మి, తోట పవన్‌కుమార్, జనసైనికులు,వీర మహిళలు ఉన్నారు.

పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

అమరావతి:నవభూమి: కాకినాడ తీర ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతున్న పరిశ్రమలో తనిఖీలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కాకినాడలోని యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవహారంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి కాలుష్యకారక దుర్గంధం వెదజల్లుతోందని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత కొన్ని రోజులుగా సంస్థ నుంచి ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు విడుదల విషయంపై పవన్ కల్యాణ్ ఆరా తీశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) చైర్మన్ కృష్ణయ్య, పీసీబీ కాకినాడ రీజనల్ ఆఫీసర్ శంకరరావుతో ఫోన్లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యూనివర్సల్ బయోఫ్యూయల్స్ సంస్థ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తుందో? లేదో? పరిశీలించి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు వాయు కాలుష్య సమస్యలు లేకుండా చూడాలని స్పష్టంచేశారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ముడి పదార్థాలు వాడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫలితంగా ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు వస్తున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై మరింత లోతుగా తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.యూనివర్సల్ బయో ఫ్యుయల్ కంపెనీ మూసివేత యూనివర్సల్ బయో ఫ్యుయల్ కంపెనీపై కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో తనిఖీలు చేయాలని కాకినాడ పీసీబీ అధికారులకు ఆదేశించారు. ఈనెల 21న చేపట్టిన తనిఖీల్లో ముడిపదార్థాల కింద వాడే పాం ఫ్యాటీ యాసిడ్‌లో కల్తీ చేసినట్లు నిర్ధారణ చేశారు. ముడి సరుకు ధరలు పెరగడంతో కల్తీ రసాయనం వాడినట్లు పీసీబీ అధికారులు తేల్చారు. ఈనెల 24న ఫ్యాక్టరీని అధికారులు మూసివేశారు. త్వరలో సమగ్ర స్థాయిలో విచారణ చేపడతామని పీసీబీ అధికారులు తెలిపారు.ఆ తాబేళ్ల మరణంపై విచారణ చేపట్టాలి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణంపై విచారణ చేపట్టాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ బీచ్ రోడ్, ఏపీఐఐసీ, వాకలపూడి ప్రాంతాల్లో అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్లు అత్యధిక సంఖ్యలో మరణిస్తున్నాయని చెప్పారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణానికి కారణాలపై విచారణ జరిపి ఇందుకు కారణం అవుతున్న వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. వన్యప్రాణుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ చిరంజీవి చౌదరికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

అడుగడుగునా నకిలీ డాక్టర్లు దందా

◆ ఎంబీబీఎస్ కానీ.. ఇతర ఎలాంటి పత్రాలు లేకుండానే ప్రాక్టీస్

◆ కొన్నిచోట్ల నకిలీ వైద్యులు మోతాదుకు మించి సూదులు

మడకశిర డిసెంబర్29,నవభూమి: మడకశిర నియోజకవర్గంలో ఐదు మండలాలలో శంకర్ దాదా ఎంబీబీఎస్లు.. ఎంత మంది ఉన్నారంటే..? ముఖ్యంగా వీరి సంఖ్య యాభై కి పైగాగానే ఉన్నట్లు వెల్లడైంది. ప్రజల ఆరోగ్యంతో కొంత మంది నకిలీ వైద్యులు ఆటలాడుతున్నారు. అక్కడ ఇక్కడ అని కాకుండా ఎక్కడ చూసినా నకిలీ వైద్యులు పదుల సంఖ్యలో కనిపిస్తున్నారు. ఒకప్పుడు పల్లెల్లోనే కనిపించే నకిలీ వైద్యులు పట్టణాల్లోనూ పెరిగిపోతున్నారు. ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో ఐదు మండలాలలో వీరి సంఖ్య 50కి పైగానే ఉన్నట్లు వెల్లడైంది. అన్నింటా అభివృద్ధిలో వెనకబడిన మడకశిరలో నకిలీ వైద్యులకు అడ్డాగా మారుతోంది. ప్రజల అనారోగ్యాన్ని ఆసరా చేసుకుని చాలా మంది నకిలీ వైద్యులు పుట్టుకొస్తున్నారు. ఎలాంటి సర్టిఫికెట్లు లేకున్నా నాడీ పట్టి తెలియని వైద్యం అందిస్తున్నారు.చాలా మంది రోగులు ప్రాణాలు కోల్పోయేందుకు కారణం అవుతున్నారు.మరికొందరి ప్రాణాల మీదకు తీసుకొస్తున్నారు.చివరకు పేషెంట్ సీరియస్ అని చావు కబురు చల్లగా చెప్పి ఇతర ఆసుపత్రులకు పంపిస్తున్నారు.ఐదు మండలాల వ్యాప్తంగా ఈ ఫేక్ గాళ్లు విస్తరించారు. మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో ఈ భయంకర నిజాలు బయటపడ్డాయి. ఎంబీబీఎస్ కానీ.. ఇతర ఎలాంటి పత్రాలు లేకుండానే ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా వెలుగులోకి వచ్చింది.డెంటల్ డిగ్రీ పొందిన ఓ వైద్యుడుడు 2 క్లినిక్ నిర్వహిస్తున్నారు. రోగులకు ఇష్టం వచ్చినట్లుగా యాంటిబయోటిక్ ఇంజక్షన్లు,ఐవీ ఫ్లూయిడ్స్ ఇస్తున్నారు. మోతాదుకు మించి ఇస్తున్నట్లుగా స్థానిక డాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవ్యక్తి ఏకంగా విదేశాల్లో ఎంబీబీఎస్ చదివినట్లుగా ఎండీ అని బోర్డు పెట్టి వైద్యసేవలు చేస్తున్నట్లు సమాచారం.వైద్యులుగా చలామణి అవుతున్న వీరి వద్ద ఎలాంటి పట్టాలు లేవు. ఇక కొందరేమో నకిలీ పట్టాలు సృష్టించి వాటిని లామినేషన్ చేయించి క్లినిక్లలో పెడుతున్నారు. ఇక.. నకిలీ వైద్యులు ఇలా పుట్టుకొస్తుంటే.. నకిలీ మెడికల్ షాపులు కూడా వందలాది సంఖ్యలో వెలుగుచూస్తున్నాయి. దాదాపు 60 వరకు ఇలాంటి దుకాణాలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే నకిలీ వైద్యులు.. నకిలీ వైద్యం అందిస్తూనే నకిలీ మందు షాపులు పెడుతున్నారు. వాటి ద్వారా మెడిసిన్ విక్రయిస్తున్నారు. అటు హోల్‌సేల్ డీలర్లు సైతం ఇలాంటి క్లినిక్లకు మెడిసిన్స్ సరఫరా చేస్తున్నారు. మరోవైపు.. పెద్ద పెద్ద ఆసుపత్రులకు వెళ్తే కన్సల్టెన్సీ ఫీజు ఎక్కువ అవుతుందని.. వ్యాధుల బారిన పడిన వారు వీరినే ఆశ్రయిస్తుండడం మరింత ఆందోళన కలిగించే అంశం. వారికి ఇష్టాం రాజ్యంగా స్టెరాయిడ్స్, నకిలీ మందులు అందిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ప్రజలు సైతం అలర్ట్ ఉండాలని, లేదంటే ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం లేకపోలేదని వైద్యారోగ్య శాఖ సూచించిన దాఖలాలు కూడా ఉన్నాయి. వీటిని అనుసరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. అయినా కూడా రోగం నయనం కోసం ఆర్ఎంపి బాటబడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి నకిలీ డాక్టర్లపై దృష్టి సారించాలని మరికొందరు వేడుకుంటున్నారు.

దేవదాయశాఖ పేరుతో

రైతులతో చెలగాటం

ఒంగోలు నవభూమి: దేవదాయశాఖ పేరుతో అధికారులు రైతులతో చెలగాటమాడుతున్నారు. పూర్వీకుల నుంచి సంక్రమించిన భూముల విషయంలో రెవెన్యూ అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారు. ఆన్‌లైన్ చేయకుండా దాటవేస్తుండటంతో అర్హులైన రైతులు ప్రభుత్వ పథకాలను కూడా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. భూ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో రైతులు ఇవే సమస్య లపై గగ్గోలుపెడుతున్నారు. మద్దిపాడు మండలం బసవన్నపాలెం, దొడ్డవరప్పాడు, వెంకటరాజుపాలెం తదితర గ్రామాలకు చెందిన వారు తమ భూములను ఆన్‌లైన్ చేయాలని ఆందోళన చేపట్టారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.స్పందన కరువు ఇనమనమెళ్లూరు గ్రామ సర్వేనెంబర్‌లోని 291, 322, 324, 328, 329, 333, 391లో సుమారు 170.16 ఎకరాల భూమిని ఆయా గ్రామాల్లోని 230మంది రైతులు 30 ఏళ్ల నుంచి అనుభవిస్తున్నారు. అటువంటి భూములపై అనేక వివాదాలు నడిచి రైతులే హక్కుదారులుగా పలు న్యాయస్థానాల్లో తీర్పులు వచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. రైతులు అనేక పర్యాయాలు మండల, డివిజన్, జిల్లాస్థాయిలో ఉన్నతాధికారులను కలిసి సమస్యను విన్నవించినా స్పందన కరువైంది. ఆ విధంగా జిల్లాలోని పలుప్రాంతాల్లో ఈ సమస్య ఉన్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.ఒంగోలులోనూ నిలిపివేత జిల్లా కేంద్రమైన ఒంగోలులో కూడా సుదీర్ఘకాలం నుంచి నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న గృహాలపై కూడా దేవదాయశాఖ పేరుతో రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అలా జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నా అటు రెవెన్యూ యంత్రాంగం కానీ, ఇటు దేవదాయశాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. దీంతో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.దేవదాయశాఖ మంత్రిని కలిసిన రైతులు మద్దిపాడు మండలంలోని బసవన్నపాలెం, దొడ్డవరప్పాడు, వెంకటరాజుపాలెం గ్రామాల్లో తమ భూములను దేవదాయశాఖ భూములంటూ చెలగాటం ఆడుతున్నారని పలువురు రైతులు దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి విన్నవించుకున్నారు. శనివారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిసి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. మద్దిపాడు మండల టీడీపీ అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, రైతులు కలిసి దేవదాయ భూముల సమస్యపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, దేవదాయశాఖ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతు గోరంట్ల వెంకట్రావు మాట్లాడుతూ తమ గ్రామాల్లో 230మంది రైతులు 300 సంవత్సరాల నుంచి అనుభవిస్తున్న భూములు మీద ఎన్నో వివాదాలు నడిచి రైతులే హక్కుదారులుగా పలు న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చాయని తెలిపారు. రైతులకే సంపూర్ణ హక్కులు ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, తుమ్మల వీరాంజనేయులు, మండవ వెంకట్రావు, మండవ శ్రీని వాసరావు, అబ్బూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.